Brot für die Welt

యాక్షన్ ఫ్రెటర్నా ఎకాలజీ సెంటరు
ప్రకృతి • మానవత • సుస్థిరత

# ప్రకృతి వ్యవసాయం

## వర్షాధార బహుళ, ఆహార పంటలు

## రైతు డైరీ

రైతు పేరు :

గ్రామం :

మండలం :

ACCION FRATERNA
ecology centre
sustainable . human . nature


**యాక్షన్ ఫ్రెటర్నా ఎకాలజీ సెంటరు**

ఉప్పరపల్లి రోడ్డు, బెంగళూరు హైవే, అనంతపురము - 515 002 ఆం.ప్ర.

ఫోన్ : (08554) 244222

# సంక్షిప్తంగా ఎకాలజీ సెంటరు గురించి ...

ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటరును స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారు 1982 సం॥లో నెలకొల్పినారు. అప్పటి నుండి కరువు నివారణ, పర్యావరణాభివృద్ధి, విధానపర నిర్ణయాలను ప్రభావితం చేయగలిగే స్వయం శక్తీకరణ కార్యక్రమాలను అమలు పరుస్తూ ఉంది. 1986 సం॥ నుండి అనంతపురము జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాన్ని సంస్థ విజయవంతంగా అమలు పర్చగలిగింది. బహుశా భారతదేశంలోనే ఒక స్వచ్ఛంధ సంస్థ అమలుపర్చిన అతి పెద్ద ప్రజాభాగస్వామ్య వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమంగా చెప్పుకోవచ్చు. సుమారు 300 గ్రామాలలో 60,000 మంది రైతులతో 1.35 లక్షల ఎకరాలలో అమలుపర్చిన కార్యక్రమం ఇది. ప్రజలతో కలిసి పని చేయడంలోనూ అధిక సంఖ్యలో అత్యంత నాణ్యతతో కూడిన నిర్మాణాలు పూర్తి చేయడంలోనూ సంస్థ పేరెన్నికగనింది. వాటర్‌షెడ్ పథకంలో ప్రధానంగా భూమి, తేమ సంరక్షణ, వాన నీటి సంరక్షణ, పళ్ళ తోటల అభివృద్ధి, వర్షాధార వ్యవసాయ కార్యక్రమాలు, బయోగ్యాస్, ప్రజల వ్యవస్థీకృత అభివృద్ధి లాంటి పథకాలమీద పని చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటర్‌షెడ్ అభివృద్ధి పథకాన్ని ప్రజానుకూలంగా మలచడానికి విధానపర నిర్ణయాలస్థాయిలో సంస్థ చెప్పుకోదగిన స్థాయిలో కృషి చేయగలిగింది. విధానపర నిర్ణయాలు గైకొనే స్థాయిలో "ఆంధ్రప్రదేశ్ వాటర్ కన్సర్వేషన్ మిషన్", " ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమీషన్ ఆన్ ఫార్మర్స్ వెల్‌ఫేర్, అడ్వయిజరీ కమిటీ ఆన్ వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇన్ ఆంధ్రప్రదేశ్" లాంటి సంస్థలతో కలిసి సంస్థ చురుకైన పాత్ర నిర్వహించింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో కూడా గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని వివిధ సంప్రదింపుల కమిటీలలో చురుకుగా పాల్గొనింది.

2007వ సంవత్సరం నుండి వాటర్‌షెడ్ కార్యక్రమాలతో పాటు, సుస్థిర వ్యవసాయ విధానమును వ్యాప్తి చేసి, గ్రామీణ జీవనోపాదులను మెరుగు పరచాలనే లక్ష్యంతో ఎకాలజీ సెంటరు కృషి చేయుచున్నది. జిల్లాలోని 8 మండలాలలో (ధర్మవరం, రాప్తాడు, ఆత్మకూరు, కూడేరు, కళ్యాణదుర్గం, బెళుగుప్ప, కుందుర్పి, శెట్టూరు) 230 గ్రామాలలో దాదాపు 30,000 మంది కరువు పీడిత రైతు కుటుంబాలతో ప్రస్తుతము ప్రత్యక్షంగా పనిచేయుచున్నది. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయం లాభసాటిగా చేయుటకు, వ్యవసాయములో బహుళ పంటలు, ముఖ్యంగా ఆహార పంటలు మరియు వృక్ష పంటలను ప్రోత్సహిస్తున్నది. రసాయనాలు లేని, పర్యావరణహిత, ప్రజారోగ్యహిత, రైతుహిత వ్యవసాయ విధానము వ్యాప్తి చేయడం ముఖ్య లక్ష్యంగా రైతులను సస్యమిత్ర గ్రూపులుగా ఏర్పాటు చేసి, గ్రామస్థాయిలో, మండల స్థాయిలో సస్యమిత్ర గ్రూపుల ఫెడరేషన్లను ఏర్పాటు చేసి, ఈ రైతు సంస్థల ద్వారా ఎకాలజీ సెంటరు పనిచేయుచున్నది.

**డా॥ వై.వి. మల్లారెడ్డి**

**డైరెక్టర్**

## రైతు డైరీ విశిష్టత మరియు డైరీ రాయుటకు సూచనలు :

1. ప్రతి రైతు, ప్రతి సం॥, ప్రతి పంటకు ఒక డైరీ నిర్వహించాలి.
2. రైతు డైరీలో తేదీల అనుగుణంగా ప్రతి పొలం పనిని విధిగా వ్రాయాలి.
3. పొలం తయారీ నుండి పంట అమ్మేవరకు ప్రతి పనిని వివరంగా, స్పష్టంగా నమోదు చేయాలి.
4. ప్రతి పనికి అయ్యే ఖర్చును వివరంగా రాయాలి.
5. పొలంలో పండిన అన్ని పంటల దిగుబడిని క్వింటాళ్ళు, కేజీలలో నమోదు చేయాలి.
6. డైరీలో కనబరచిన వ్యవసాయ పనుల కన్నా అదనంగా ఏవైనా పనులు చేస్తే డైరీ చివరి పేజీలో తేదీల వారీగా ఆ పనులు తెలపాలి.
7. పంట అమ్మిన తరువాత ఆదాయ వ్యయాల పట్టిక పూర్తి చేసి లాభనష్టాలను రాయాలి.
8. ఆ పంట గురించి రైతు అనుభవాల్ని, అభిప్రాయాన్ని డైరీ చివరి పేజీలో నమోదు చేసి సంతకము చేయాలి.
9. పీ.జి.ఎస్ ప్రోటోకాల్ పట్టికను రైతు డైరీ ఆధారంగానే పూరించబడును.
10. రైతు డైరీ మరియు ప్రోటోకాల్ పట్టిక ఆధారంగానే సుస్థిర వ్యవసాయంలో రైతు నిబద్ధతని, పురోగతిని అంచనా వేయటం జరుగుతుంది.
11. పూర్తి అయిన డైరీలను ఎకాలజీ సెంటరు సిబ్బందికి అందజేయాలి.
12. ప్రతి రైతు డైరీ నుండి సమాచారాన్ని తీసుకొని, క్రోడీకరించి విశ్లేషించడం జరుగుతుంది.
13. ప్రతి రైతు డైరీని కనీసం 5 సం.లు భద్రపరచడం జరుగుతుంది.
14. రైతు డైరీ సుస్థిర వ్యవసాయ కార్యక్రమానికి గుండెకాయ వంటిది. కాబట్టి రైతులు, కార్యకర్తలు, సిబ్బంది అందరూ రైతు డైరీ శ్రద్ధగా నిర్వహించగలరు.

## వివరణ :

అనంతపురం జిల్లా తరచుగా కరువు కాటకాలకు లోనవుతున్నది. కరువును తట్టుకొని స్థిరంగా ఆదాయమిచ్చే పంట నమూనాలు తయారుచేసి ఒక ఎకరా పొలంలో ప్రయోగాలు చేయడం జరుగుతుంది. మిగతా పొలంలో తనకు కుదిరిన పంట వేసుకుంటాడు. రైతు కొత్తగా వేసిన నమూనా పంటకు, మామూలుగావేసే పంటను దిగుబడిలోను, ఖర్చులోను, ఆదాయంలోను పరీక్షించి చూడాలి. అందుకోసమని డైరీ తయారుచేయడమైనది. నమూనాలలో ముఖ్యమైన పంటతోపాటు ఇతర పైర్లు వుంటాయి. మామూలుగా వేస్తున్న పంటల పద్ధతిలో ఒకటి లేక రెండు పంటలు వుంటాయి. మన గ్రామానికి, పొలానికి ఎలాంటి పంటలు కరువుకు తట్టుకుంటాయో తెలుసుకోవడానికి ఈ పంట నమూనాలను ప్రవేశపెట్టడం జరిగింది. కాబట్టి

నమూనా వేసి, చెప్పిన పద్ధతులు పాటించి, డైరీని ఎప్పటికప్పుడు పూర్తిగా నింపి చివర్లో లెక్క వేసుకొని లాభనష్టాలు తేల్చాలి. ఎ.ఎఫ్. సంస్థ సహకారముతో కొత్తగా వేస్తున్న పంటలను నమూనా పంటలు అంటారు. రైతు మామూలుగా వేసే పంటలను మామూలుపంట అని పిల్వబడతాయి. ఈ ఆదాయ వ్యయాలు రాసుటప్పుడు, సొంత మనుషులు, ఎద్దులు, ట్రాక్టరు ఖర్చులను కూడా చేర్చాలి. సంస్థ నుంచి విత్తనాలు, ఇతర సదుపాయాల ఖర్చు కూడా లెక్కించాలి. ప్రతి పట్టిక క్రింద రిమార్కులు అనిచోటు వదిలాము. యిక్కడ మీరు ఆ విషయము మీద ఏదైన తెలియజేయాలంటే యిక్కడ వ్రాయవచ్చును.

## ప్రాథమిక సమాచారము :

ఖరీఫ్ 2020

(ఎ) ఎంపిక చేసుకున్న నమూనా..........................................

(బి) రైతు పేరు................................................ తండ్రి పేరు.............................................

(సి) సెల్ నెం...............................సస్యమిత్ర గ్రూపు పేరు..............................................

(డి) గ్రామము............................................మండలము..............................................

(ఇ) క్లష్టరు....................................................ఏరియా..............................................

(ఎఫ్) యస్.టి.ఓ..............................................సెల్ నెం...........................................

(జి) రైతుకున్న మొత్తం భూమి :........................... ఎకరాలు

మెట్ట :.............................ఎకరాలు, నీటిసాగు : ...............................ఎకరాలు

(హెచ్) భూమి సర్వే నెం.......................................................................................

(ఐ) ఈ సంవత్సరం ప్రయోగక్షేత్రములో పెట్టిన పంటలు.............................................

(జే) నేలరకం : నల్లనేల / ఎర్రనేల.........................................................................

(కె) రైతు వద్ద వున్న వ్యవసాయ పనిముట్లు : (1) ..................... (2).....................

(3)..................... (4)..................... (5.....................

(ఎల్) ఇతర వనరులు : స్ప్రేయర్లు ............................

(ఎమ్) రైతు వద్ద వున్న పశువులు 1. ఆవులు................... 2. ఎద్దులు..........................

3. బర్రెలు.................. 4. ఇతర పశువులు...............

(యన్) రైతు భూమిలో పనిచేస్తున్న బోరుబావుల సంఖ్య................................

## వ్యయాలు - ఖర్చులు

**1. పంటకు ముందు భూమి దున్నడం, ఇతర నేల తయారీ ఖర్చులు**

| తేది | చేసిన పని (దున్నడం / పాయడం / కూలీలు / బాడుగ) | విస్తీర్ణము | | ఖర్చు (రూ.) | |
|---|---|---|---|---|---|
| | | నమూన పంట | మామూలు పంట | నమూన పంట | మామూలు పంట |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

యింకా ఏదైనా ____________________



**2. విత్తనం కొన్న ఖర్చు**

2.1 బహుళ పంట నమూనా

| తేది | రకము | కొన్న పరిమాణము (కేజి) | ధర (కిలో / రూ.) | మొత్తం (రూ.) |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

యింకా ఏదైనా ____________________

2.2 మామూలు పంట

| | | | | |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

యింకా ఏదైనా ______________________________

______________________________

**3. విత్తన శుద్ధి ఖర్చు**

3.1 బహుళ పంట నమూనా

| తేది | విత్తనము | విత్తన శుద్ధి చేసినారా అవును /లేదు | విత్తన శుద్ధి దేనితో చేసినారు బీజరక్ష / బీజామృతం | విత్తన శుద్ధి ఖర్చు (రూ.) |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |

3.2 మామూలు పంట

| | | | | |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |

యింకా ఏదైనా ______________________________

______________________________

## 4. విత్తనము వేయుట ఖర్చు

4.1 బహుళ పంట నమూనా

| విత్తిన తేది | విత్తిన విత్తనములు | విత్తన రకము | విత్తన మోతాదు (కిలోలు) | విత్తుటకు ఖర్చు (రూ.) | విత్తిన పద్ధతి పరికరము (గొర్రు / ట్రాక్టరు) |
|---|---|---|---|---|---|
| | 1. | | | | |
| | 2. | | | | |
| | 3. | | | | |
| | 4. | | | | |
| | 5. | | | | |



4.2 మామూలు పంట

| విత్తిన తేది | విత్తిన విత్తనములు | విత్తన రకము | విత్తన మోతాదు (కిలోలు) | విత్తుటకు ఖర్చు(రూ.) | విత్తిన పద్ధతి పరికరము (గొర్రు / ట్రాక్టరు) |
|---|---|---|---|---|---|
| | 1. | | | | |
| | 2. | | | | |

యింకా ఏదైనా________________________________________________

________________________________________________

## 5. ఎరువుల వాడకము ఖర్చు

### 5.1 బహుళ పంట నమూనా

| తేది | వాడిన సేంద్రీయ ఎరువు ఘన జీవామృతం / ఘన జీవామృతం II | పరిమాణము (ట్రాక్టరు / బండ్లు / కేజిలు) | ఖర్చు (రూ.) |
|---|---|---|---|
| | | | |
| | | | |

### 5.2 మామూలు పంట

| తేది | వాడిన ఎరువు | పరిమాణము (కిలోలు/ఎకరానికి) | ఖర్చు (రూ.) |
|---|---|---|---|
| | | | |
| | | | |

### 5.3 మామూలు పంట

| తేది | ఆచ్ఛాదనకు వాడిన మెటీరియల్ | పరిమాణము (ఎకరానికి) | ఖర్చు (రూ.) |
|---|---|---|---|
| | | | |
| | | | |

యింకా ఏదైనా__________________________________________

__________________________________________________

__________________________________________________

__________________________________________________

## 6. కలుపు తీయుటకు ఖర్చు / అంతర సేద్యము ఖర్చు

6.1 నమూనా పంట

| తేది | కలుపు తీయుట (కూలీలు / అంతరసేద్యము) | కూలీల సంఖ్య | కూలీ రేటు/ బాడుగ రేటు (రూ.) | మొత్తము ఖర్చు (రూ.) |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

6.2 మామూలు పంట

| తేది | కలుపు తీయుట (కూలీలు / అంతరసేద్యము) | కూలీల సంఖ్య | కూలీ రేటు/ బాడుగ రేటు (రూ.) | మొత్తము ఖర్చు (రూ.) |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |

యింకా ఏదైనా ______________________________

______________________________

## 7. సమగ్ర సస్యరక్షణ ఖర్చు

7.1 నమూనా పంట

| తేది | సమగ్ర సస్యరక్షణ | పెట్టినాను / లేదు | సంఖ్య / లీటర్లు | ఖర్చు రూ. |
|---|---|---|---|---|
| | 1వ పిచికారి చేసిన కాషాయం / అస్త్రం<br>_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ | పురుగు నివారణ అయిందా / లేదా | | |
| | 2వ పిచికారి చేసిన కాషయం / అస్త్రం<br>_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ | పురుగు నివారణ అయిందా / లేదా | | |
| | 3వ పిచికారి చేసిన కాషయం / అస్త్రం<br>_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ | పురుగు నివారణ అయిందా / లేదా | | |
| | 4వ పిచికారి చేసిన కాషయం / అస్త్రం<br>_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ | పురుగు నివారణ అయిందా / లేదా | | |

7.2 మామూలు పంట

| తేది | పిచికారి చేసిన మందు / కషాయాలు | మోతాదు | ఖర్చు (రూ.) |
| --- | --- | --- | --- |
| | | | |
| | | | |
| | | | |

యింకా ఏదైనా________________________________

________________________________



**8. రక్షక తడి**

| తడి ఇచ్చిన తేది | పంట దశ | కూలీల ఖర్చు (రూ.) | ఇతర ఖర్చు (రూ.) (నీరు, ట్రాక్టరుకు మొ॥) |
| --- | --- | --- | --- |
| | | | |
| | | | |

యింకా ఏదైనా________________________________

________________________________

8.1 వర్షము

| వాన వచ్చిన తేది | పంట దశ | మోతాదు* | రిమార్కులు (ఎక్కువ/సరిపోయింది/తక్కువ/ ఆలస్యమైనది/ముందుగానే వచ్చింది) |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

* మోతాదు : గ్రామాలలో వున్న వాడుక భాష ప్రకారం ఎంత వర్షము వచ్చిందో వ్రాయవలయును. వాడుక భాషలోని సాధారణ మోతాదులు ఉదా॥ బట్టతడుపు, కాలుపదును, అరపదును, పదును, వంకలు పారినాయి. చెక్‌డ్యాంలు నిండినాయి. చెరువులకు  నీళ్లు, కాలువచెరువు, అరచెరువు, పూర్తినిండింది.

## 9. పంట దిగుబడి – పంట కోత ఖర్చు

9.1 బహుళ పంట నమూనా

| తేది | ప్రధాన పంట | దిగుబడి (కిలోలు) | కోత ఖర్చు (రూ.) | రిమార్కులు |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | అంతర పంట | | | |
| | | | | |
| | | | | |
| | రక్షక పంటలు | | | |
| | | | | |
| | కూరగాయలు | | | |
| | | | | |
| | | | | |

9.2 మామూలు పంట

| తేది | ప్రధాన పంట | దిగుబడి (కిలోలు) | కోత ఖర్చు (రూ.) |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | అంతర పంట | | |
| | | | |
| | | | |

యింకా ఏదైనా______________________________

## 10. పంట దిగుబడి

### 10.1 వర్షాధార పంట

| పంట | కాయ / గింజ (కిలోలు / ఎకరాకు) | కట్టె / గడ్డి (కిలోలు / ఎకరాకు) |
|---|---|---|
| ప్రధాన పంట | | |
| అంతర పంట | | |
| రక్షక పంట (జొన్న) | | |
| ఆకర్షక పంట (ఆముదము) | | |
| గోరుచిక్కుడు | | |
| గోగు | | |
| బెండ | | |
| ఇతర పంటలు | | |

### 10.2 మామూలు పంట

| పంట | కాయ / గింజ (కిలోలు / ఎకరాకు) | కట్టె / గడ్డి (కిలోలు / ఎకరాకు) |
|---|---|---|
| ప్రధాన పంట | | |
| అంతర పంట | | |
| ఇతర పంటలు | | |

## 11. ఆదాయ పట్టిక

### 11.1 వర్షాధార బహుళ పంట

| పంట దిగుబడి (ఎకరానికి క్వింటాలు) | క్వింటాలు ధర (రూ.) | ఆదాయము (రూ.) |
|---|---|---|
| కాయలు / గింజలు | | |
| కట్టె / గడ్డి | | |

11.2 ఇతర పంటలు

| పంట దిగుబడి (ఎకరానికి క్వింటాలు) | క్వింటాలు ధర (రూ.) | ఆదాయము (రూ.) |
|---|---|---|
| కాయలు / గింజలు | | |
| కట్టె / గడ్డి | | |

యింకా ఏదైనా___________________________________________

___________________________________________

**12. ఖర్చులు**

**పట్టిక 1 పంటల ఖర్చులు (రూపాయలలో)**

| క్రమ సంఖ్య | వివరము | బహుళ పంట నమూనా | మామూలు పంట |
|---|---|---|---|
| 1. | నేల తయారీ | | |
| 2. | టిల్లరు / గుంటక | | |
| 3. | విత్తనము | | |
| 4. | విత్తనము వేయుటకు | | |
| 5. | ఎరువులు (ఎ) ఘన జీవామృతం<br>(బి) దిబ్బ ఎరువు | | |
| 6. | కలుపు తీయుటకు కూలీలు | | |
| 7. | రక్షకతడులు | | |
| 8. | కషాయాల వినియోగము | | |
| 9. | పంట కోత | | |
| 10. | ఇతర ఖర్చులు (వివరించండి) | | |
| 11. | మొత్తము ఖర్చు | | |

యింకా ఏదైనా___________________________________________

___________________________________________

**13. ఆదాయము**

**పట్టిక 2 నమూనా, మామూలు పంటల ఆదాయము (రూపాయలలో)**

| క్రమ సంఖ్య | వివరము | నమూనా పంట | మామూలు పంట |
|---|---|---|---|
| 1. | ప్రధాన పంట | | |
| 2. | అంతర పంట | | |
| 3. | ఇతర పంటలు | | |
| 4. | మొత్తము ఆదాయము | | |
| 5. | పశువుల మీద ఆదాయము | | |
| 6. | నిఖర ఆదాయము (మొత్తము ఆదాయము – మొత్తము ఖర్చు) | | |

యింకా ఏదైనా________________________________________

________________________________________________

**14. పంటలపై రైతు అభిప్రాయము**

## మా సంస్థ లక్ష్యం :

1. నిస్సహాయులు, నిరుపేద రైతులు, వ్యవసాయ కూలీలను సంఘటితపర్చి, వారితో సంఘాలను, సహకార సంస్థలను స్థాపించి, వాటిని బలోపేతం చేసి, వాటి ద్వారా ఆదాయ భద్రత, పౌష్టికాహార, ఆహార భద్రత, సాధికారత, స్వయం సమృద్ధి సాధించడం ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు యొక్క ముఖ్య లక్ష్యం.
2. కరువు కాటకాలతో సతమతమవుతున్న రైతాంగంతో ముఖ్యంగా సన్న, చిన్నకారు, వర్షాధార రైతులతో కలిసి పనిచేసి, కనీస పెట్టుబడులతో కరువుకు తట్టుకొనే విధంగా పర్యావరణహిత, వాతావరణ హిత, సమగ్ర సుస్థిర వ్యవసాయ పద్ధతులను రైతుల భాగస్వామ్యముతో అభివృద్ధి చేసి, వాటిని వ్యాప్తి చేయుటకు ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు అంకితమైనది.
3. సుస్థిర పర్యావరణం, సమతుల్య జీవావరణం, స్థిరవాతావరణం, జీవవైవిధ్యాల్ని పెంపొందిస్తూ, ఎడారీకరణను నివారిస్తూ, ప్రజలు మరియు ప్రకృతి ఒకరినొకరు గౌరవించి పోషించుకొనే విధంగా సహజీవనం చేయునట్లు ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు కృషి చేస్తుంది.
4. నిరుపేదలు, జీవనావకాశాలు లేని మహిళలు, యువత అభివృద్ధి లక్ష్యంగా వారితో కలిపి పనిచేస్తూ, విభిన్న జీవనోపాధుల పెంపుదలలో భాగంగా సహకార సంస్థలను ప్రోత్సహించడం, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువలను జోడించడం, మార్కెటింగ్, వ్యవసాయ రంగాలలో ఆధునిక నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు పనిచేస్తుంది.
5. గ్రామాలలో స్త్రీ-పురుష వివక్షతలు లేని సాంఘిక సమానత్వం, గౌరవప్రదమైన జీవనం పెంపొందించడంతో పాటు, శాంతి ప్రజాస్వామ్యం, పరస్పర సహకారం, సామాజిక అండదండల ఆధారంగా, బాధ్యతాయుత సామాజిక వాతావరణం పెంపొందించేందుకు ఎ.ఎఫ్ ఎకాలజీ సెంటరు కృషి చేస్తుంది.
6. ప్రభుత్వ సంస్థలతోనూ, భావసారూప్యత కలిగిన ప్రజా సంస్థలతోనూ, స్వచ్ఛంద సంస్థలతోనూ, వ్యక్తులతోనూ, మా సంస్థ కలిసి పని చేస్తుంది. ఇందులో భాగంగా సామాజిక ప్రయోజనం కోసం వివిధ సంస్థలు, మేధావులు, నిపుణులు, వ్యక్తులు చేస్తున్న కృషితో ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు చేయి కలిపి పని చేస్తుంది.
7. ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు ఒక సమర్థవంతమైన, చలనశీల, శాశ్విత సంస్థగా పనిచేసే లక్ష్యం కలిగి ఉంది. నిత్యం అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూ, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఉంటుంది. మారుతున్న పరిస్థితులకు, మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా తాను కూడా మారుతూ, సమాజాన్ని ప్రభావితం చేస్తుంది.

## మా ధర్మాలు :

- **పరచింతన**
- **విధికి మించి కృషి చేయడం**
- **చేసే పనుల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించడం**
- **సాధ్యమయినంత ఎక్కువ మంది అవసరంలో ఉన్న వారితో కలిసి పనిచేయడం.**

## మా ప్రధాన విలువలు :

1. **పరచింతన, దయ, నిజాయితీ, కష్టపడి పని చేయడం, విశ్వసనీయత లాంటి ప్రధాన మానవీయ విలువలు**
   ఇతరులపట్ల ప్రేమ, దయ, ఇతరుల శ్రేయస్సు గురించి ఆలోచన, నిజాయితీ, కష్టపడి పని చేసే తత్వం విశ్వసనీయత లాంటి ప్రధాన విలువలను మేము స్వతహాగా పాటిస్తూ, సమాజంలో ఆ విలువల పెంపుదల కోసం కృషి చేస్తాము. మా ఆశయం, లక్ష్యం, విలువల సాధనకు ఇవే ప్రేరేపితంగా వుంటాయి.

2. **సాంఘిక సమానత్వం, స్త్రీ - పురుష అవగాహన**
   సాంఘికంగా మనుషులందరూ సమానమని మేము విశ్వసిస్తాము. ముఖ్యంగా మహిళలు, అవకాశాల్ని అందుకోలేని వారికి, నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించి, సమానత్వం, మర్యాదలు, ఆత్మ గౌరవంతో బతికే విధంగా కృషి చేస్తాము.
   సంస్థాగతంగానూ, మా **ఏ.ఎఫ్.** సంస్థ కార్యకలాపాల అమలులోను, ప్రజలతో మేము కలిసి పని చేసే సందర్భాలన్నింటిలోనూ, జండర్ సున్నితత్వం, సామాజిక న్యాయం పాటిస్తూ కుల, స్త్రీ పురుష వివక్షతలకు అవకాశం లేని విధంగా కృషి చేస్తాము.

3. **సుస్థిర పర్యావరణం లక్ష్యంగా**
   మా విధానాలు, పథకాలు అన్నీ సుస్థిర పర్యావరణాన్ని, జీవావరణ సమతుల్య అవగాహనను సుస్థిర వాతావరణం, ప్రకృతి సమతుల్యతలను ప్రతిబింబిస్తాయి.

4. **ప్రభుత్వ సంస్థలు, ఇతర స్వచ్ఛంధ సంస్థలు, సామాజిక వ్యవస్థలు, పౌర సంస్థలతో కలిసి పని చేయడం**
   మేము ప్రభుత్వ సంస్థలతోనూ, ప్రజా సంఘాలతోనూ, భావసారూప్యం కలిగిన స్వచ్ఛంద సంస్థలు, మీడియా, పౌర సంస్థలతో కలిసి సమన్వయంతో, పరస్పర సహకారంతో పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలమనే విశ్వాసంతో పని చేస్తాము.

5. **ప్రభుత్వ విధానాలను, పథకాలను ప్రభావితపర్చడం**
   నిరుపేదలకు, నిస్సహాయులకు, సుస్థిర పర్యావరణానికి అత్యధికంగా ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వ పథకాలు, విధానాల రూపకల్పనను ప్రభావితం చేయడానికి మేము కృషి చేస్తాము.

6. **పనిలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించడం**
   మేము చేసే ప్రతి పనిలోనూ అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తాము.

7. **సామాజిక అవసరాలకు తగినట్లుగా పని చేయడం - పాఠాలు నేర్చుకోవడం**
   మేము మారుతున్న పరిస్థితులకు, అవసరాలకు తగిన విధంగా మార్పు చెందటానికి, మా అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొంటాము. ప్రజల భాగస్వామ్యముతో కార్యక్రమాల రూపకల్పన చేసి, వాటిని అమలు చేస్తూ, మూల్యాంకనం చేస్తూ తద్వారా అనుభవాలు నేర్చుకొంటాము. నూతన ఆలోచనలు, అనుభవాలు, ఆవిష్కరణలు ఎల్లప్పుడూ నిస్సహాయ ప్రజల, నిరుపేదలను మెరుగుపర్చడానికి ఉపయోగపడే విధంగా కృషి చేస్తాము.

8. **అంతర్గత ప్రజాస్వామ్యం - జట్టుగా పని చేయడం**
   సంస్థ పని చేసే ప్రక్రియలో, కలిసిమెలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఒక జట్టుగా కలిసి పని చేస్తాము. సంస్థాగత ప్రక్రియలలోనూ, ప్రజలతో కలిసి పని చేసే ప్రక్రియలలోనూ ప్రజా స్వామ్య విధానాన్ని పాటిస్తూ పని చేస్తాము.

9. **పారదర్శకత - జవాబుదారీ తనం**
   మా భాగస్వాములందరితోనూ మేము పారదర్శకంగానూ, జవాబుదారీతనానికి కట్టుబడి పని చేస్తాము.

ACCION FRATERNA

ecology centre

sustainable . human . nature


## యాక్షన్ ఫ్రెటర్నా ఎకాలజీ సెంటరు

ఉప్పరపల్లి రోడ్డు, బెంగళూరు హైవే,

అనంతపురము – 515 002, ఆంధ్రప్రదేశ్

Tel : +91 (O) 8554 - 244222, 246884 Fax : +91 (O) 8554 - 244990

Email : actionf@sancharnet.in; yvmallareddy@yahoo.co.in

www.af-ecologycentre.org